News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :140 | ఖమ్మం | సోమవారం, జూన్ 29, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఒట్టేసి చెబుతున్నా.. మూసీ ప్రక్షాళన తథ్యం

- తెలంగాణ కోసం ఎవరేమిచేశారో శాసనసభలో మాట్లాడదాం
- మూడు పార్టీల పాలనపై రచ్చబండలో చర్చ పెట్టండి
- ఏం త్యాగాలు చేశారని భారాసను ప్రజలు కోరుకుంటున్నారు
- నల్గొండ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు
- రూ.13,006 కోట్లతో 6,092 కి.మీ. హ్యామ్ రోడ్ల పనులకు భూమి పూజ





కొండా లక్ష్మణ్ బాపూజీ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలంగాణ కోసం పదవులను త్యాగం చేశారు. త్యాగాల పునాదులపైన అధికారంలోకి వచ్చామని భారాస నేతలు పదే పదే చెబుతున్నారు. రాజీనామాలు చేయడం, ఎన్నికలు తేవడం, కలెక్షన్లు చేసుకోవడమూ త్యాగమా? మరి తెలంగాణ కోసం ఆత్మ బలిదానం చేసుకున్న శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కిష్టయ్య, యాదయ్య, ఇషాన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డిల త్యాగాన్ని ఏమనాలి? రూ.69వేల కోట్లు అప్పులో ఉన్న తెలంగాణను రూ.8 లక్షల 11వేల కోట్ల అప్పుల ఊబిలో ముంచారు. పదేళ్లలోనే వందేళ్లకు కావాల్సిన విధ్వంసం చేశారు. మీ త్యాగాలను ఈ రోజు తెలంగాణ ప్రజలు ఇంకా భరించాలా?

# సీఎంకు భారాస భయం పట్టుకుంది

- దమ్ముంటే అసెంబ్లీని రద్దు చేయండి
- ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం
- భారాస శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు



'ప్రతిపక్షాలను తిడుతూ కాలం గడిపే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి భారాస భయం పట్టుకుంది. ముఖ్యమంత్రే భారాస ఎంత బలంగా ఉందో చెప్పకనే చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పులు చేస్తున్నంత కాలం.. భారాస బలంగా మారుతుంది' అని భారాస శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు అన్నారు. 'సర్' నేపథ్యంలో సిద్దిపేటలో ఆదివారం నిర్వహించిన బీఎల్‌ఏల శిక్షణ సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. నల్గొండలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. 'కర్ణాటకలో జరిగిన ముగ్గురు ముఖ్యమంత్రుల సమావేశంలో కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులు కాపాడారా అని ప్రశ్నిస్తే అది చెప్పకుండా నన్ను, భారాసను తిట్టే కార్యక్రమం పెట్టుకున్నారు. 2034 వరకు తామే అధికారంలో ఉంటామని ప్రగల్భాలు పలుకుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. దమ్ముంటే ఈ క్షణమే అసెంబ్లీని రద్దు చేయాలి. అందరం రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతోనైనా రాజీనామా చేయిస్తే అధికారం ఉందని అడ్డగోలుగా మాట్లాడుతున్న ముఖ్యమంత్రికి ప్రజలు గుణపాఠం చెబుతారు.



## వరి పండించడంలో.. కొనడంలో దేశంలోనే
# నంబర్ వన్ మనమే

వరి పండించడంలో.. ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ నంబర్‌వన్ అని అన్నారు పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తెలంగాణ దేశంలోనే అత్యధిక వరి ధాన్యాన్ని పండించి రైతుల నుంచి కొనుగోలు చేసిన రాష్ట్రంగా నిలిచిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నల్లగొండలో మాట్లాడుతూ వివరాలు 2లో..

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి



ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు తెలంగాణ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. పోలియో రహిత తెలంగాణ లక్ష్యంగా తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ఆరోగ్య వివరాలు 2లో..



# పూటకో పార్టీ పేరు మార్చుకునే మీరు మమ్మల్ని విమర్శిస్తారా

'మొన్న టీఆర్ఎస్, నిన్న బీఆర్ఎస్.. ఇలా పూటకో పార్టీ పేరు మార్చుకునే మీరు మమ్మల్ని విమర్శిస్తారా?' అంటూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో మంత్రి కోమటి రెడ్డి.. బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర అభివృద్ధి, వివరాలు 2లో..

# అన్నదాతలకు అండగా 'ప్రజా ప్రభుత్వం'..



-ఈనెల 30న చింతకానిలో సీఎం రేవంత్‌రెడ్డి 'రైతు ఆశీర్వాద సభ'..
-రైతులకు సంకెళ్లు వేసిన నాటి పాలకులా నేడు మొసలి కన్నీరు కార్చేది?
-భారీ వర్షాలొచ్చినా సభ విజయవంతం కావడం ఖాయం.
-ఏర్పాట్ల పరిశీలన అనంతరం మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

వివరాలు 2లో..

# 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్'..

-ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం
-'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్' అవార్డుతో సత్కారం
-పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి గుర్తింపుగా ఈ గౌరవం
-సెషెల్స్‌కు 'మేడ్ ఇన్ ఇండియా' గస్తీ నౌక, వాహనాలు అందజేత
-మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్‌లో ప్రధాని



ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషికి వివరాలు 2లో..



## ఆ సినిమా టైటిల్ కు అర్థం ఏమిటో
# పవన్ కల్యాణ్ ను అడగండి

- 'ఇడుపు కాయితం' టైటిల్‌పై రాజుకున్న వివాదం
- అర్థం తెలియాలంటే పవన్‌ను అడగాలన్న కవిత
- తెలంగాణ యాసను రేవంత్ రెడ్డి కాపాడటం లేదని విమర్శ
- ఉప్పల్‌లో జూలై 2న భూపోరాటానికి పిలుపు

2



# రైతు ఆశీర్వాద సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

జిల్లావ్యాప్తంగా భారీగా తరలివచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..ంం

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో ఈ నెల 30న నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, వివరాలు 2లో..

# హనుమకొండలో ఘోర రోడ్డు ప్రమాదం..

-ఇంట్లోకి దూసుకెళ్లిన కారు, ఒకరి మృతి -కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామ సమీపంలో ఘటన -ముగ్గురికి తీవ్ర గాయాలు, పరిస్థితి విషమం -కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

వివరాలు 2లో..

# సౌదీలో ఘోర ప్రమాదం..

-సౌదీ అరేబియాలో కుప్పకూలిన అరామ్కో హెలికాప్టర్
-ప్రమాదంలో 14 మంది సౌదీ పౌరులు మృతి

# ఒట్టేసి చెబుతున్నా.. మూసీ ప్రక్షాళన తథ్యం

నల్గొండ: "ఎన్ని ఆటంకాలు ఎదురైనా దేశానికి తలమానికంగా మూసీని ప్రక్షాళన చేస్తాం. కాలుష్యం నుంచి నల్గొండ బిడ్డలకు విముక్తి కలిగిస్తాం. ఒట్టేసి చెబుతున్నా. మూసీ ప్రక్షాళన తథ్యం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.13,006 కోట్లతో 6,092 కిలోమీటర్ల మేర నిర్మించనున్న 441 హ్యామ్ రోడ్ల పనులకు సీఎం ఆదివారం నల్గొండ జిల్లా కనగల్‌లో భూమి పూజ చేశారు. పైలాన్‌ను ఆవిష్కరించారు. నల్గొండ కార్పొరేషన్‌లో రూ.83 కోట్లతో చేపట్టనున్న తాగునీటి పథకం పనులకూ శంకుస్థాపన చేశారు. తర్వాత నాగార్జున డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు.

"బావబామ్మరిది కలిసి తిరుగుతున్నారు. భారాస ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అంటున్నారు. పరీక్ష పేపర్లు అమ్ముకొని రూ.వేల కోట్లు సంపాదించుకున్నందుకు రావాలా? కాళేశ్వరం పేరు మీద రూ.లక్ష కోట్లు కొల్లగొట్టినందుకా? పేదోళ్లకు రేషన్‌కార్డులు అడిగితే స్టేషన్‌లో పెట్టి కొట్టించినందుకా? మీరెందుకు అధికారంలోకి రావాలి. రచ్చబండలో చర్చ పెట్టండి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నిస్తున్నారు. రెండున్నరేళ్లలో ఏమి తెచ్చారని అడుగుతున్నారు. ఎప్పుడడిగినా ప్రత్యేక శాసనసభ, మండలి సమావేశాలు ఏర్పాటు చేస్తాం. పదేళ్ల భారాస, రెండున్నరేళ్ల కాంగ్రెస్, కేంద్రంలో పన్నెండేళ్ల భాజపా పాలనపై చర్చిద్దాం. అక్కడే తేలుస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చెప్పుకోకపోవడం వల్ల ఊరూరా తిరిగి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. సింగరేణిలో టెండర్ కాలేదు.. కొల్లగొట్టారంటున్నారు. గురుకులాల్లో రూ.685 కోట్ల టెండర్లలో రూ.3వేల కోట్లు అక్రమాలు జరిగాయని చెప్పారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా, ఎన్ని నాటకాలు చేసిన తెలంగాణ సమాజం నమ్మదు. రాష్ట్రంలో ప్రజాపాలన వచ్చింది. ప్రజలు సంక్షేమ పథకాలను అనుభవిస్తున్నారు. ఈ తెలంగాణ సమాజం మీ కుటుంబాన్ని శాశ్వతంగా బహిష్కరించింది. 2034 వరకు రాష్ట్రంలో మూడు రంగుల జెండా ఎగురుతుంది.

### ఎస్ఎల్‌బీసీని పూర్తి చేస్తాం

ఎస్ఎల్‌బీసీ పనులను 34 కిలోమీటర్ల మేర పూర్తి చేసి భారాస ప్రభుత్వానికి 10 కిలోమీటర్ల పనులు అప్పగిస్తే పదేళ్లు అలానే ఉంచారు. వచ్చే ఎన్నికల నాటికి ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి 3.60 లక్షల ఎకరాల్లో నల్గొండ జిల్లాకు సాగు, తాగునీరు అందిస్తాం. డిండి ప్రాజెక్టును పూర్తి చేస్తాం. నా పాదయాత్ర సమయంలో మూసీ ఇబ్బందులను ప్రజలు వివరించారు. ఆ కాలుష్యంతో ఇబ్రహీంపట్నం, భువనగిరి, మునుగోడు ప్రాంతాలు ఎంతో దారుణంగా ఉన్నాయి. అందుకే మూసీ ప్రక్షాళనకు కంకణం కట్టుకున్నాం. 30 నెలల్లో 70వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చిన ప్రభుత్వం ఈ దేశంలో ఎక్కడైనా ఉందా అని సవాల్ విసురుతున్నా. శాఖల వారీగా లెక్కలు చెబుతా. శాసనసభకు రండి. నిరుద్యోగుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాం. ప్రజా పాలన ఎందుకు పోవాలి. రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత కరెంట్, ఫీజు రీయింబర్స్‌మెంట్, రూ.21వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినందుకు, రూ.27వేల కోట్ల రైతు భరోసా ఇచ్చినందుకు ప్రజా పాలన పోవాలా? స్కిల్స్ యూనివర్సిటీ తెచ్చినందుకు పోవాలా? కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాకపోయిన ఒక్క సంవత్సరంలో రికార్డు స్థాయిలో ధాన్యాన్ని ఉత్పత్తి చేసి దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టాం. భారాస పాలనలో ప్రభుత్వ బడికి, ఆసుపత్రికి పోవాలంటే ప్రజలు భయపడేవారు. ఇప్పుడు అదే పాఠశాలల్లో నర్సరీ నుంచి 12 వరకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందిస్తున్నాం. తెలంగాణ గురుకులాలు వందల మంది అంబేద్కర్‌లను తయారు చేయాలనే టమొక్కవొని ధైర్యంతో ముందుకు పోతున్నాం. ఆరుట్ల పాఠశాల ప్రారంభోత్సవానికి వెళ్లాక నాకు సంపూర్ణ విశ్వాసం వచ్చింది. మా ప్రభుత్వ ఉపాధ్యాయులు మేం గర్వంతో తలెత్తుకునే విధంగా విద్యార్థులను తయారు చేస్తున్నారు.

### ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే కడుపు మంట ఎందుకు?

ఐదు సంవత్సరాలు భారాస మంత్రి వర్గంలో ఒక్క ఆడబిడ్డ అయినా ఉందా? పదేళ్లలో రేషన్‌కార్డు ఇవ్వలేదు. మా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇప్పుడు లక్షల మంది పేదలకు రేషన్‌కార్డు అందించింది వాస్తవం కాదా? ఆర్థికంగా భారమైనా పేదవారి కడుపు నింపాలని రూ.16 వేల కోట్లతో 3.28 కోట్లమంది పేదలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నాం. మీరు గజ్వేల్‌లో ఫాంహౌస్ కట్టుకోవచ్చు. కుమార్తె, కుమారుడు, అల్లుడు రూ.వందల కోట్లు పెట్టి ఫాంహౌస్‌లు నిర్మించుకోవచ్చు. పేదోళ్లకు రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే మీకు కడుపు మంట ఎందుకు? ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లకు రూ.5 లక్షల చొప్పున ఉచితంగా ఇస్తున్నాం?" అని రేవంత్‌రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీలు రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బాలునాయక్, లక్ష్మారెడ్డి, జైవీర్‌రెడ్డి, బీర్ల అయిలయ్య, సామేల్, వేముల వీరేశం, అనిల్‌కుమార్‌రెడ్డి, పద్మావతి, ఎమ్మెల్సీలు శంకర్‌నాయక్, డీసీసీ అధ్యక్షుడు కైలాస్ పాల్గొన్నారు.

### రూ.172 కోట్ల చెక్కు అందజేత

(మహిళల ఆర్థికాభివృద్ధి కోసం జిల్లాలో వడ్డీలేని రుణాలకు సంబంధించి రూ.172 కోట్ల చెక్కును సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. నల్గొండ నగరపాలక సంస్థ పరిధిలోని మహిళలకు మెప్మా అధ్వర్యంలో రూ.11 కోట్ల చెక్కులను పొదుపు సంఘాల మహిళలకు సీఎం పంపిణీ చేశారు.

### భారాస.. హెచ్ఆర్ఎస్ అవుతుందేమో

**- కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రహదారులు, భవనాలశాఖ మంత్రి**

భారాస పూటకో పార్టీ పేరుతో ప్రజలను మోసం చేస్తుంది. మొన్న టీఆర్ఎస్.. నేడు భారాస.. రేపు హెచ్ఆర్ఎస్ (హరీశ్‌రావు రాష్ట్ర సమితి)గా మారుస్తారేమో! బావబామ్మర్దులు (హరీశ్‌రావు, కేటీఆర్) టెండర్లు ప్రారంభించక ముందే 'హ్యామ్-స్కామ్' అంటూ హడావుడి చేస్తున్నారు. తెలంగాణలో రహదారులు అధ్వానంగా ఉండటంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతుండటంతో.. రూ.6,500 కోట్లు రాష్ట్ర నిధుల నుంచి మంజూరు చేసి రహదారుల అభివృద్ధికి సీఎం చొరవ చూపారు. హ్యామ్ పథకం ద్వారా రూ.13 వేల కోట్లు ఆర్అండ్‌బీ నుంచి, రూ.7వేల కోట్లు పంచాయతీరాజ్ శాఖ నుంచి కేటాయించాం. రూ.10,400 కోట్లతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరులైన్లుగా విస్తరించేందుకు టెండర్లు పిలిచాం. కనగల్ మండలం నుంచి గుర్రంపోడ్ అటు నుంచి బందరు, అమరావతి మీదుగా 300 కిలోమీటర్ల మేర గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులకు డీపీఆర్ పనులు పూర్తి చేశాం. మొత్తం జాతీయ, రాష్ట్ర, జిల్లా రహదారుల నిర్మాణానికి గరిష్ఠంగా రూ.78వేల కోట్లు కేటాయించి దశలవారీగా అభివృద్ధి చేస్తున్నాం.

# అన్నదాతలకు అండగా 'ప్రజా ప్రభుత్వం'..

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సాహసోపేత నిర్ణయాలతో అన్నదాతలకు కొండంత అండగా నిలుస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో ఈనెల 30వ తేదీ మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న 'రైతు ఆశీర్వాద సభ' ఏర్పాట్లను ఆదివారం ఆయన ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల భారీ బలగంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ స్థలాలను అంగుళం అంగుళం వీక్షించి, వాతావరణ మార్పులను తట్టుకునేలా జర్మన్ హ్యాంగర్లతో అద్భుతమైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

**వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి పైసలు...**

అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో భారీ వర్షాల సూచనలు ఉన్నప్పటికీ, ఏ విపత్తు ఎదురైనా ఈ సభ అనుకున్న దానికంటే డబుల్, త్రిబుల్ సక్సెస్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గత రెండున్నరేళ్లుగా ఈ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటను అక్షరాలా నిలబెట్టుకుంటూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో క్యాబినెట్ సాహసోపేత నిర్ణయం తీసుకుని, వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం మానవీయ కోణంలో కొనుగోలు చేసిందని గుర్తుచేశారు. కేవలం కొనడమే కాకుండా, కొన్న వారం రోజుల లోపలే రైతుల అకౌంట్లలో పైసలు వేసిన నిఖార్సైన రైతు పక్షపాత ప్రభుత్వం ఇది అని కొనియాడారు.

**రైతు ద్రోహులే నేడు కపట ప్రేమికులు..**

గత పదేళ్ల పాలకుల తీరుపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. కేంద్ర, రాష్ట్రాల్లో గతంలో అధికారంలో ఉన్నవాళ్లు నేడు ఈ ప్రభుత్వంపై అనవసరంగా అవాకులు, చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ప్రజలు తమ వైపు చూడటం లేదనే తీవ్ర ఫ్రస్ట్రేషన్‌లోనే వాళ్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. "ఇదే ఖమ్మం పట్టణంలో గతంలో వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు, రైతుల కష్టాలు పట్టించుకోకుండా, నడిరోడ్డుపై అన్నదాతలకు సంకెళ్లు వేసి జైలుకు పంపించిన దుర్మార్గాన్ని ఈ జిల్లా ప్రజలు ఎన్నటికీ మరవరు. నాడు రైతులను విస్మరించి, హింసించిన వాళ్లే.. నేడు మొసలి కన్నీరు కారుస్తూ కపట ప్రేమ ఒలకబోస్తున్నారు. ఈ రాజకీయ డ్రామాలను రైతులందరూ గమనిస్తూనే ఉన్నారు" అని హెచ్చరించారు. జిల్లా సీనియర్ నేత, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యేలందరినీ కలుపుకుని ఈ సభను ఒక చారిత్రాత్మక విజయంగా మలుస్తామన్నారు.

**ఇందిరమ్మ రాజ్యంలో రికార్డు స్థాయి ప్రగతి..**

ఈ ప్రభుత్వం పేద ప్రజలందరికీ అండగా ఉండే ఇందిరమ్మ రాజ్యమని సభ ఏర్పాట్ల పరిశీలనలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే రికార్డు స్థాయిలో 72,000 ఉద్యోగాలు ఇచ్చామని, రాబోయే రోజుల్లో మరిన్ని వేలాది నోటిఫికేషన్లు ఇస్తామని ప్రకటించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు సాగుతున్నాయన్నారు. ఇండ్ల నిర్మాణంలో ఒక్క రూపాయి లంచం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే నిధులు జమ చేస్తున్నామని, రూరల్ ప్రాంతాలకు 2.5 లక్షలు, అర్బన్ కు లక్ష ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేస్తామని, రహదారుల అభివృద్ధి కోసం రూ. 22,000 కోట్లను సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేయడం విశేషమని తెలిపారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, తోట దేవీ ప్రసన్న, వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్ర మోహన్, కమిషనర్ గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీపీ సునీల్ దత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో ఈ నెల 30న నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా రైతులు భారీ సంఖ్యలో ఈ సభకు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం, ప్రధాన వేదిక, రైతుల కూర్చునే ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. రానున్న రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో సభకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. వర్షం వచ్చినా కార్యక్రమానికి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, నీరు నిల్వ కాకుండా అవసరమైన చర్యలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ సదుపాయాలు, వాహనాల రాకపోకల నిర్వహణ, రైతుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ఇతర మౌళిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకుని, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యుడు రాందాసు నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సౌదీలో ఘోర ప్రమాదం..

సౌదీ అరేబియాలో ఘోర హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ప్రభుత్వ రంగ దిగ్గజ చమురు సంస్థ సౌదీ అరామ్కోకు చెందిన హెలికాప్టర్ కుప్పకూలడంతో అందులో ప్రయాణిస్తున్న 14 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మృతులంతా సౌదీ జాతీయులేనని సౌదీ ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది. సౌదీ తూర్పు తీరంలోని రస్ తనూరా ప్రాంతంలో ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుం ది. ఈ విషయాన్ని ఇంధన మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు ధ్రువీకరించినట్లు సౌదీ ప్రెస్ ఏజెన్సీ తన కథనంలో పేర్కొంది. ప్రమాదంపై సౌదీ ప్రభుత్వం ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. అయితే, ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. రస్ తనూరా ప్రాంతం సౌదీ ఇంధన రంగానికి అత్యంత కీలకం. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఎగుమతి టెర్మినల్స్‌లో ఒకటి ఇక్కడే ఉంది. ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా దాదాపు నాలుగు నెలల పాటు నిలిచిపోయిన కార్యకలాపాలు శుక్రవారమే ఇక్కడ తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజా ప్రమాదం జరగడం గమనార్హం. మృతుల కుటుంబాలకు ఇంధన మంత్రిత్వ శాఖ ప్రగాఢ సంతాపం తెలియజేసింది. దర్యాప్తు పూర్తయితే ప్రమాదానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## సీఎంకు భారాస భయం పట్టుకుంది

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా నా ఎత్తు, రూపం గురించి మాట్లాడటం ఏంటి? అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మూడుసార్లు రైతుబంధు(రైతుభరోసా) ఎగ్గొట్టారు. రైతులకు రూ.29 వేల కోట్లు బాకీ పడ్డారు. 80 లక్షల టన్నుల ధాన్యం కొన్నామని గొప్పలు చెబుతున్నారు. 2020లోనే మా ప్రభుత్వ హయాంలో 92 లక్షల టన్నుల ధాన్యం కొన్నాం.

**తెలంగాణ ఉద్యమం గురించి రేవంత్ మాట్లాడటమా?**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఎస్సెల్బీసీ ఆగిపోతే మా ప్రభుత్వ హయాంలో 12 కిలోమీటర్ల సొరంగం తవ్వాం. ప్రస్తుత ప్రభుత్వం కనీసం 12 మీటర్లయినా తవ్వలేదు. టన్నెల్ కూలిపోతే కనీసం మృతదేహాలను సైతం బయటకు తీయలేదు. సింగరేణిలో ముఖ్యమంత్రి బావమరిదికి టెండర్లు దక్కాయనేది నిజం కాదా? సింగరేణిలో జరిగిన కుంభకోణాలను బయట పెడితే.. అసలు టెండర్లే జరగలేదని సీఎం అంటున్నారు. ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన వ్యక్తి.. మా త్యాగాల గురించి మాట్లాడుతారా? తెలంగాణ ఉద్యమం గురించి రేవంత్‌రెడ్డి మాట్లాడటమంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లే. మూసీ ప్రక్షాళన కోసం వినియోగిస్తున్న నీళ్లు.. కాళేశ్వరం జలాశయానివి కావా? నల్గొండలో మా హయాంలో బత్తాయి, నిమ్మ మార్కెట్లు ఏర్పాటు చేస్తే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కొనియాడారు.

## 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్'..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా సీషెల్స్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్'ను ప్రదానం చేసింది. హరిత భవిష్యత్తు కోసం ప్రధాని మోదీ దార్శనికతను ఈ అవార్డు గుర్తించింది. ప్రస్తుతం ప్రధాని మోదీ మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్‌లో ఉన్నారు. ఆ దేశ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పర్యటనలో భాగంగా ఆయన సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినితో సమావేశమయ్యారు. అంతకుముందు, ప్రధానికి స్టేట్ హౌస్‌లో గౌరవ వందనం లభించింది. ఈ సందర్భంగా, 'మేడ్ ఇన్ ఇండియా' ఫాస్ట్ ప్యాట్రోల్ వెసెల్ (ఫ్రీుఎ) పీఎస్ లెస్‌ప్వార్‌తో పాటు ఆరు అంబులెన్స్‌లు, 10 యుటిలిటీ వాహనాలు, ఐదు లేజర్ రేడియల్ బోట్లను సీషెల్స్‌కు ప్రధాని మోదీ అందజేశారు. ఈ సహాయం సీషెల్స్ సముద్ర నిఘా సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ పేర్కొంది. అనంతరం ఇరు దేశాల నేతలు కలిసి సీషెల్స్ నేషనల్ బొటానికల్ గార్డెన్‌లో అరుదైన 'కోకో డి మెర్' మొక్కను నాటారు. కాగా, ప్రధాని మోదీకి అంతర్జాతీయ పురస్కారాలు రావడం ఇదే తొలిసారి కాదు. ఈ ఏడాది మే నెలలో ఆహార భద్రతకు చేసిన సేవలకు గాను ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఫీూరా) అత్యున్నత పురస్కారం 'అగ్రికోలా మెడల్' అందుకున్నారు. గతంలో 2018లో సియోల్ శాంతి బహుమతి, ఐక్యరాజ్యసమితి 'ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్' అవార్డులు కూడా ఆయనను వరించాయి.

## ఆ సినిమా టైటిల్ కు అర్థం ఏమిటో పవన్ కల్యాణ్ ను అడగండి

టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఇడుపు కాయితం' అనే సినిమా టైటిల్‌పై జరుగుతున్న ప్రచారాన్ని ప్రస్తావిస్తూ, ఆ పదానికి అసలైన అర్థం తెలియాలంటే ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను అడగాలని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఉప్పల్‌లో తన పార్టీ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రియదర్శి, నాగదుర్గ ప్రధాన పాత్రల్లో తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'ఇడుపు కాయితం' సినిమా టైటిల్‌పై సోషల్ మీడియాలో కొద్ది రోజులుగా తీవ్ర దుమారం రేగుతోంది. ముఖ్యంగా కొందరు ఆంధ్ర నెటిజన్లు తెలంగాణ యాసను, ఈ పదాన్ని కించపరిచేలా ట్రోల్ చేస్తుండటం వివాదానికి దారితీసింది. ఈ నేపథ్యంలో కవిత స్పందిస్తూ, తెలంగాణ భాష, అస్తిత్వంపై దాడి జరుగుతున్నా కాంగ్రెస్, బీజేపీ, చివరికి సొంత పార్టీ బీఆర్ఎస్ కూడా మౌనంగా ఉండటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. "రాష్ట్రంలో మరోసారి ఉద్యమకాలం నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. అప్పుడు మనల్ని, మన భాషను ఎలా అయితే అవాకులు చెవాకులు పేలారో, ఇప్పుడు మళ్లీ అదే తరహా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మనమందరం ఈ విషయాన్ని గమనించుకోవాలి. నిన్నగాక మొన్న 'ఇడుపు కాయితం' అనే పేరుతో ఒక సినిమా వచ్చింది. ఈ పేరు అర్థం కావడం లేదంటూ కొందరు దానిపై ట్రోలింగ్ చేస్తున్నారు. తెలంగాణ యాసను అవమానించడమే దీని వెనుక ఉన్న ఉద్దేశం. నేను ఒకటే సూటిగా అడుగుతున్నా... 'ఇడుపు కాయితం' అంటే అర్థం తెలియకపోతే, వెళ్లి సినిమా నటుడు పవన్ కళ్యాణ్‌ను అడగండి. ఆయనకు ఆ పదం అర్థం బాగా తెలుసు, కచ్చితంగా వివరిస్తారు. మా భాషను, యాసను అవహేళన చేసినందుకే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం. ఇంకోసారి ఇటువంటి వెకిలి ప్రయత్నాలు చేయకండి. ఒకరి భాషను ఒకరం, ఒకరి సంస్కృతిని ఒకరం గౌరవించుకుందాం. అందరం కలిసే ఉందాం. కానీ, తెలంగాణను అవమానిస్తాం, మా భాషను కించపరుస్తాం అంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. ఈరోజు తెలంగాణ భాషను ఇంతగా కించపరుస్తున్నా కాంగ్రెస్ పార్టీ నోరు మెదపదు. ఎందుకంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేదు. ఇక బీజేపీ సంగతి సరేసరి. దేశంలోని సమస్యలు తప్ప, తెలంగాణ గురించి వారికి పట్టదు. బీఆర్ఎస్ పార్టీ కూడా మాట్లాడదు. ఎందుకంటే, అందులో ఓ గుంటనక్క ఉంది. ఆయన వ్యాపారాలన్నీ ఇప్పటికీ ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారితోనే ముడిపడి ఉన్నాయి" అని ఆరోపించారు.

## హనుమకొండలో ఘోర రోడ్డు ప్రమాదం..

మృతుడిని కరీంనగర్ జిల్లా లక్ష్మీపూర్‌కు చెందిన కల్లెం శ్రీనివాస్‌గా గుర్తించారు. ఉప్పల్ గ్రామంలో తన స్నేహితుడిని దింపి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ దుర్ఘటనతో ఉప్పల్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# వరుణిడి కరుణ కోసం ప్రత్యేక పూజలు.. వానలు పడేందుకు కప్ప తల్లి ఆటలు..



**సీ కే న్యూస్ :**వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని, గ్రామంలో సుభిక్షం నెలకొనాలని ఆకాంక్షిస్తూ ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని వర్తమన్నూర్ గ్రామాల్లో ఆదివారం గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా కప్పతల్లి ఆటలు నిర్వహించి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు, జలాభిషేకాలు చేశారు. ప్రకృతితో మమేకమైన ఈ ఆచారం గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తూ నేటికీ విశ్వాసంతో కొనసాగుతోంది.

ఉదయం నుంచే మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కప్పతల్లిని అలంకరించి గ్రామ వీధుల్లో ఊరేగించారు. "వానదేవా... కరుణించు", "పంటలు పండేలా వర్షాలు కురిపించు" అంటూ భక్తిగీతాలు పాడుతూ గ్రామమంతా తిరిగారు. ప్రతి ఇంటి ముందు గ్రామస్తులు నీళ్లు పోసి కప్పతల్లికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న వర్తమన్నూర్ గ్రామాల్లో ఇటీవల తగినంత వర్షపాతం లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పొలాల్లో విత్తనాలు వేసిన రైతులు సకాలంలో వర్షాలు కురవాలని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో మంచి వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలని, చెరువులు, కుంటలు నిండాలని, భూగర్భ జలాలు పెరగాలని, పశువులకు తాగునీటి కొరత లేకుండా ఉండాలని గ్రామస్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

అనంతరం గ్రామ దేవతల ఆలయాల్లో పాలు, నీటితో జలాభిషేకాలు చేసి, కొబ్బరికాయలు కొట్టి, నైవేద్యాలు సమర్పించారు. గ్రామంలో శాంతి, సుభిక్షం నెలకొని ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలోని పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సంప్రదాయాన్ని నిలబెట్టారు.

గ్రామ పెద్దలు మాట్లాడుతూ, కప్పతల్లి ఆటలు నిర్వహిస్తే వర్ష దేవుడు ప్రసన్నమై సమృద్ధిగా వర్షాలు కురుస్తాయనే నమ్మకం పూర్వకాలం నుంచి కొనసాగుతోందని తెలిపారు. శాస్త్రీయంగా దీనికి ఆధారాలు లేకపోయినా, ప్రకృతిని ఆరాధించే గ్రామీణ జీవన విధానంలో ఈ సంప్రదాయానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రకృతిపై ప్రేమను, సమాజంలో ఐక్యతను పెంపొందించే ఇలాంటి ఆచారాలు గ్రామీణ సంస్కృతి గొప్పతనాన్ని చాటుతున్నాయని పేర్కొన్నారు.

ఆధునిక కాలంలోనూ పూర్వీకుల సంప్రదాయాలను మరువకుండా యువతరం సైతం ఈ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. వర్షాలు కురిసి రైతుల కష్టాలు తీరాలని, పంటలు సమృద్ధిగా పండాలని గ్రామస్థులంతా ఏకస్వరంతో ప్రార్థించారు. వ్యవసాయంపై ఆధారపడిన గ్రామీణ జీవితంలో కప్పతల్లి ఆటలు కేవలం ఒక ఆచారం మాత్రమే కాదు... ప్రకృతిపై ఉన్న విశ్వాసానికి, రైతు ఆశలకు, గ్రామీణ సంస్కృతికి ప్రతిబింబంగా నిలిచే జీవంతమైన సంప్రదాయం. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిడం ప్రభాకర్, మాజీ సర్పంచులు వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# భద్రాచలంలో 1.300 కిలోల గంజాయి పట్టివేత.. ఇద్దరి అరెస్ట్.

- ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లు, నగదు స్వాధీనం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూన్ 28:** భద్రాచలం సమీపంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిర్వహించిన వాహన తనిఖీల్లో 1.300 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేశారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమి రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆర్. కిషన్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ సి.హెచ్. శ్రీహరి రావు ఆధ్వర్యంలో సిబ్బంది కూనవరం--భద్రాచలం ప్రధాన రహదారిలోని ఇసుక రీచ్ వద్ద ఆదివారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా వెళ్తున్న యమహా ఆర్15 (ఏపీ 39 బీఈ 0705) ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా 1.300 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది.

ఈ కేసులో బలరామ్ లామా (రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా), సుదీప్ కేసీ (ఉప్పల్, రంగారెడ్డి జిల్లా)లను అరెస్టు చేశారు. నిందితులు ఒడిశా నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గంజాయిని తరలిస్తుండగా పట్టుబడినట్లు అధికారులు తెలిపారు.

నిందితుల వద్ద నుంచి 1.300 కిలోల గంజాయి, యమహా ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లు, రూ.4,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ.1.70 లక్షలుగా అధికారులు అంచనా వేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు.

ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్, కానిస్టేబుళ్లు పి. రాజు, వెంకన్న, ప్రసన్నకుమార్, తిరుపతి, ఉపేందర్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు, గంజాయి అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు టోల్‌ఫ్రీ నంబర్ 1800-425-2523కు సమాచారం అందించాలని, సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

# ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి: జిల్లా కలెక్టర్ అంకిత్.



పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 28,** ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా పాల్వంచ మండలం ఇందిరా నగర్ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్, జిల్లాలో ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులకు ఈ నెల 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లే ఆరోగ్య సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేయిస్తామని తెలిపారు.

ప్రయాణాల్లో ఉన్న కుటుంబాలు బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఇటుక బట్టీలు, వ్యవసాయ పనులు, నిర్మాణ ప్రదేశాలు, ఇతర పని ప్రదేశాల్లో ఉన్న చిన్నారులకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి



గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**సీ కే న్యూస్** పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఆదివారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ సమీపంలో వీజన సెంటర్ (దూద్ దవఖాన) లో నిర్వహించిన జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన పలువురు చిన్నారులకు చుక్కల మందు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదేళ్ల లోపు బాల బాలికలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.

పల్స్ పోలియో కార్యక్రమం దేశ ఆరోగ్య రంగంలో అత్యంత కీలకమైన ప్రజారోగ్య కార్యక్రమమని పేర్కొన్నారు. దేశాన్ని పోలియో రహితంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులను జీవితాంతం పోలియో వ్యాధి నుంచి రక్షించి ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందించవచ్చని అన్నారు. ప్రతి తల్లిదండ్రిలు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆరోగ్య శాఖ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తోందని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ, పోలియో రహిత సమాజం కోసం తల్లిదండ్రులు అందరూ తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా పోలియో చుక్కలును వేయించాలని సూచించారు. జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ వైద్య ఆరోగ్యశాఖ జిల్లా వ్యాప్తంగా పిల్లలందరికీ పోలియో చుక్కల మందు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సంధ్య కిరణ్మయి, వైద్య సిబ్బంది, పిల్లలు,తల్లిదండ్రులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో -- పిల్లల ఆరోగ్యం కోసం 2 చుక్కల భరోసా

- పోలియో చుక్కలు వేసి ప్రారంభించిన, సర్పంచ్



**జూన్ 28 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల్ పొలంపల్లి గ్రామంలో, పిల్లల ఆరోగ్యం కోసం రెండు చుక్కలు, పోలియో అంటే "చిన్నారుల కాళ్లకు, చేతులకు పక్షవాతం తెచ్చే" ప్రమాదకరమైన వైరస్ వ్యాధి. ఒకసారి సోకితే శాశ్వతంగా నడవలేని స్థితి వస్తుంది. దీనికి మందు లేదు, టీకా ఒక్కటే రక్షణ.

అందుకే ప్రభుత్వం ప్రతి ఏటా "పల్స్ పోలియో ఇమ్యునైజేషన్" కార్యక్రమం పెడుతుంది.

పల్స్ పోలియో అంటే ఏమిటి?ఇది ఒక జాతీయ కార్యక్రమం. 5 ఏళ్ల లోపు ప్రతి పిల్లవాడికి, అతను ఆరోగ్యంగా ఉన్నా, జలుబు ఉన్నా, గతంలో టీకాలు వేయించుకున్నా "2 చుక్కల ఓరల్ పోలియో వ్యాక్సిన్ ꠰ూ౦" నోట్లో వేస్తారు.

"పల్స్" అంటే మాస్ క్యాంపెయిన్ -- ఒకే రోజు కోట్ల మంది పిల్లలకు టీకా వేసి వైరస్ వ్యాప్తిని పూర్తిగా ఆపేయడం.

పిల్లల ఆరోగ్యానికి ఎందుకు అవసరం,

100% రక్షణ: పోలియోకు మందు లేదు. టీకా ఒక్కటే శాశ్వత రక్షణ. 2 చుక్కలు వేస్తే పిల్లాడు జీవితాంతం సురక్షితం. అందుకని మి పిల్లలతో పాటు ఇరుగు పొరుగు పక్కవారికి కూడా చూపాలని వారు కోరారు,

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మిస్వామి,అంగన్ వాడి టీచర్ మమత,ఆశ వర్కర్స్ లక్ష్మీ, వార్డ్ మెంబర్,స్వప్న, మౌనిక, చంద్రశేఖర్ గౌడ్,మాజీ సర్పంచ్ చౌడం నాగమణి, పిల్లల తలలు చిన్నారులు, పాల్గొన్నారు,

# గ్రామ పంచాయతీ సిపిఐఎం ఫ్లోర్ లీడర్ గా బండారు శరత్ బాబు....!

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 28,**భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సిపిఐఎం పక్ష నేతగా బండారు శరత్ బాబుని నియమిస్తున్నామని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ ప్రకటించారు. ఆదివారం స్థానిక చందర్రావు భవనంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏజె రమేష్ ఈ ప్రకటన చేశారు. గత డిసెంబర్ నెలలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో నాలుగో వార్డ్ నుండి పోటీలో దిగిన బండారు శరత్ బాబు సమీప కాంగ్రెస్ అభ్యర్థి పై అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2013లో జరిగిన పంచాయతీ ఎన్నికలలో సైతం నాలుగో వార్డ్ నుండి బండారు శరత్ బాబు గెలుపొందిన విషయం తెలిసిందే. రెండోసారి పాలకవర్గ సభ్యుడిగా గెలుపొందిన శరత్ బాబుని సిపిఐ ఎం గ్రామపంచాయతీ పక్ష నేతగా ఎన్నుకున్నారు. భద్రాచలం డివిజన్ ఉద్యమ నిర్మాతలలో ఒకరైన బండారు చందర్రావు ద్వితీయ కుమారుడైన బండారు శరత్ బాబు విద్యార్థి దశనుండే ఎస్ఎఫ్ఐ సంఘంలో క్రియాశీలకంగా పనిచేసే వివిధ బాధ్యతలను నిర్వర్తించారు. అనంతరం యువజన సంఘం కార్మిక సంఘం ప్రధాన బాధ్యతలను చేపట్టిన శరత్ బాబు అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. 2006లో జరిగిన పోలవరం వ్యతిరేక పోరాటంలో 20 రోజులపాటు జైలు జీవితాన్ని గడిపిన బండారు శరత్ బాబు అనేక ప్రజా పోరాటాల కేసులను నేటికీ ఎదుర్కొంటున్నారు. సిపిఐఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యుడిగా భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడిగా బండారు శరత్ బాబు కొనసాగుతున్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా......!

బండారు శరత్ బాబు సిపిఐఎం గ్రామపంచాయతీ ఫ్లోర్ లీడర్

2013 నుండి 2018 వరకు నాలుగో వార్డ్ పాలకవర్గ సభ్యుడిగా అనేక రకాల ప్రజా సమస్య పరిష్కారానికి కృషి చేశాము. పార్టీ నిర్ణయంతో 2025 డిసెంబర్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో రెండోసారి పోటీ చేసి గెలుపొందడం జరిగింది. పార్టీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రజలకు పాలకవర్గానికి మధ్య వారిదిగా వ్యవహరిస్తాను. ప్రజా సమస్యలను పాలకవర్గములో లేవనెత్తి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకవర్గ సమావేశంలో కృషి చేస్తాను.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ అంకిత్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 28,**జూన్ 29వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.

ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.



# గోదావరి వరదలను సమర్థంగా ఎదుర్కొనేలా ముందస్తు చర్యలు చేపట్టాలి.




- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.
- గోదావరి వరదల సన్నద్ధతపై జిల్లా అధికారులతో సమీక్ష.
- పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలని పిలుపు.
- వరదల సన్నద్ధతలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉన్నాయి: జిల్లా కలెక్టర్ అంకిత్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి. జూన్ 28,**గోదావరి నదిలో వరదల నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

శనివారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి గోదావరి వరదల సన్నద్ధతపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ అంకిత్ వరదల సన్నద్ధతలో భాగంగా జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను మంత్రికి వివరించారు. జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ఈ ఏడాది నుంచి మండల స్థాయిలో తహసీల్దార్ కార్యాలయాల్లో మండల ఎమర్జెన్సీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో వరదల సమయంలో చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను గుర్తించి, వైద్యం, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, ఇరిగేషన్, ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ తదితర శాఖల ద్వారా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేసి, క్విక్ రెస్పాన్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ గోదావరి వరదల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు పోలీసు శాఖ పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, రెవెన్యూ, ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ తదితర శాఖలతో సమన్వయంగా సహాయక చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలినోవో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వరదల అనంతరం అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య చర్యలను ముమ్మరం చేయాలని, వైద్యశాఖ అధికారులు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. భద్రాచలం పట్టణంలో గోదావరి నీరు చేరకుండా, వర్షపు నీరు వేగంగా నదిలోకి వెళ్లేలా పంపింగ్ మోటార్లను సిద్ధంగా ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. తాగునీరు, వైద్యం వంటి అత్యవసర సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.
వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు వ్యవసాయ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందించాలని అన్నారు. గిరిజన రైతులు ఉద్యానవన పంటల సాగుపై దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని, ఎరువులు, ముఖ్యంగా యూరియా వినియోగంపై శాస్త్రీయ అవగాహన కల్పించాలని సూచించారు.
వనమహోత్సవంలో భాగంగా జాతీయ రహదారుల వెంట విస్తృతంగా మొక్కలు నాటాలని, వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లాలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి పనులు, పుష్కరాల ఏర్పాట్లు ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
ఈ సందర్భంగా మంత్రి భద్రాచలం--కూనవరం రహదారిపై చేపడుతున్న కరకట్ట నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను ఆరా తీశారు. మూడు సంవత్సరాలుగా పనులు పూర్తికాకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
సారపాక జాతీయ రహదారిపై ఐటీసీ ఈస్ట్ గేట్ సమీపంలో గోదావరి వరదల సమయంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఆ ప్రాంతంలో జాతీయ రహదారి ఎత్తును పెంచేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసి చర్యలు చేపట్టాలని జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు.


భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ వరదల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వరదలకు ముందు, వరదల సమయంలో, అనంతరం చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర సన్నద్ధతతో ఉండాలని, వర్షపాతం, వరద పరిస్థితులపై ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని కోరారు.

పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గోదావరి వరదల సమయంలో బూర్గంపాడు, అశ్వాపురం ప్రాంతాలు అధికంగా ప్రభావితమవుతాయని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. వరదల సన్నద్ధతలో పరిశ్రమల సహకారాన్ని కూడా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో ఐటిడిఎ పి ఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు,వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, వైద్య, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్, అటవీ, అగ్నిమాపక, ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చెక్ పవర్ రద్దును ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్యేకు వినతి అందజేత.

ఉప సర్పంచుల మండల అధ్యక్షులు గోడ్డేటి సత్యం యాదవ్ సమక్షంలో.



**సి కే న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు జూన్ 28.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ. ఉప సర్పంచులకు సంతకం చేసే అధికారం కల్పించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వలిగొండ మండల కేంద్రంలోని ఆయన నివాస గృహంలో ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు సురకంటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో.
వలిగొండ మండల ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గోడేటి సత్యంతో కలిసి శనివారం వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని సానుకూలంగా స్పందించి న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఉపసర్పంచుల చెక్ పవర్ ను రద్దు చేస్తున్నారనే ప్రచారంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలన్నారు తమకు నెలకు రూ 5 వేలు. వార్డు సభ్యులకు రూ 3 వేలు గౌరవ వేతనం ప్రకటించాలని కోరారు స్టాండింగ్ కమిటీలలో ఉపసర్పంచులను వైస్ చైర్మన్లు గా నియమించాలని పంచాయతీ తీర్మానాలపై సర్పంచ్ కార్యదర్శి తో పాటు ఉపసర్పంచులకు కూడా సంతకం చేసే అధికారం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పాండు కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి మల్ల మాధవి ఉపాధ్యక్షులు వడ్డేమాన్ దేవేందర్ పెద్దబోయిన చంద్రకళ శ్రీనివాస్ రావుల ధనలక్ష్మి పద్మా రెడ్డి సల్ల ఐలయ్య మంగ జగన్ మడక శ్రీనివాస్ చిన్నం స్వామి దయ్యాల మల్లేష్ పంతుల ప్రశాంత్ పసుల బాలస్వామి అశోక్ బూడిద నాగరాజు తదితరులు ఉన్నారు.

## కంటైనర్‌ను వెంబడించి పట్టుకున్న యువకులు:

- అభినందించిన, ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి




**జూన్ 28 (సీ కే న్యూస్) చేగుంట** : (ఎన్ ఎచ్ 44) జాతీయ రహదారి పై శనివారం మధ్యాహ్నం కర్నే మంజుల అనే మహిళను ఢీకొట్టి అతివేగంగా పారిపోతున్న కంటైనర్ లారీని, యువకులు తమ ప్రాణాలలు లెక్క చేయకుండా వెంబడించి పట్టుకున్న కంటైనర్ ను, రిపోర్టర్ చిక్కుడు మహేష్, బోయిని రాజుల కలిసి పట్టుకునారు, వారి ధైర్యసాహసాలను మెచ్చుకొని చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి అభినందించారు. ప్రమాదం జరిగిన వెంటనే కంటైనర్ ఆపకుండా వెళ్ళిపోతుండగా, అటుగా వెళ్తున్న చిక్కుడు మహేష్, బోయిని రాజులు సమయస్ఫూర్తితో స్పందించి తమ ద్విచక్ర వాహనంపై ఆ వాహనాన్ని చాకచక్యంగా వెంబడించారు. లారీని అడ్డుకొని డ్రైవర్‌ను పట్టుకొన్ని యువకులు, వెంటనే పోలీసులకు సమాచారం అందించి, పోలీసులకు అప్పగించారు. ఈ నేపథ్యంలో చేగుంట పోలీస్ స్టేషన్‌లో స్థానిక ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి యువకుల సాహసాన్ని మెచ్చుకున్నారు. సమాజంలో ప్రమాదాలు జరిగినప్పుడు ఇలాంటి ధైర్యవంతులైన యువకుల ఆవశ్యకత ఎంతైనా ఉందని కొనియాడుతూ ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి వారిద్దరినీ శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో చేగుంట పోలీస్ సిబ్బంది, మీడియా మిత్రులు మొజమిల్, కొండి శ్రీనివాస్, చౌదరి శ్రీనివాస్, స్టాలిన్ నర్సింలు, శబ్బని శ్రావణ్ మధు, పాల్గొన్నారు.

## సిపిఐ గ్రామ సీనియర్ నాయకులు ఆవుల వెంకయ్య ఘన నివాళులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం బస్వాపురం గ్రామంలో సిపిఐ గ్రామ సీనియర్ నాయకులు ఆవుల వెంకయ్య దశ దినఖర్మ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీందరబాబు పావులూరి మల్లికార్జునరావు కూచిపూడి రవి సిపిఐ జిల్లా సమితి సభ్యులు రసాల మోహనరావు సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు సిపిఐ మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీను రైతు సంఘం మండల కార్యదర్శి దొబ్బల వెంగళరావు గ్రామ సర్పంచ్ ఆవుల నర్సింహారావు గ్రామ ఉప సర్పంచ్ చంద్రకాని నర్సింహారావు గ్రామ నాయకులు బొడ్డు కొండలరావు మోహనరావు గ్రామ సిపిఐ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కార్తికేయ డిజిటల్ ఫ్లెక్స్ ప్రింటింగ్ షాప్

ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం : జూన్ 28 సి కే న్యూస్:**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నూతనంగా శ్రీ కార్తికేయ డిజిటల్ ఫ్లెక్స్, ప్రింటింగ్ వర్క్ షాప్ ను ప్రారంభించారు సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్స్ వర్క్ షాపు ప్రజలకు సరసమైన ధరలలో నాణ్యమైన ఫ్లెక్సీలను అందించాలని కోరారు.ఈ నేపథ్యంలో షాప్ నిర్వాహకులు కైరంకొండ శీను,ధనుంజయ్ సర్పంచ్,పాలకవర్గానికి శాలువా కప్పి సన్మానం చేసి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మందుగుల బాలకృష్ణ,వార్డు మెంబర్లు పందుల యాదయ్య గౌడ్,సూరపల్లి వెంకటేశం,చిలువేరు రమ్య శంకర్,సభావత్ రఘు నాయక్,సింగపంగా ప్రశాంతి రమేష్,ఎండి రహీం షరీఫ్,మారగొని శంకర్,బద్దుల మురళి యాదవ్,కొండ నవీన్ గౌడ్,బానోత్ కిరణ్ నాయక్,వద్దేపల్లి శివ,తదితరులు,పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు



- పోలియో రహిత తెలంగాణను నిర్మిద్దాం
- జనగాం సర్పంచ్ లోడే రఘు గౌడ్

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 28 సీ కే న్యూస్ :**సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని జనగాం గ్రామ సర్పంచ్ లోడె రఘు గౌడ్ గ్రామపంచాయతీలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు.ఈ నేపథ్యంలో సర్పంచ్ మాట్లాడుతూ పోయే వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరి భాగ్య సామ్యం ఎంతో అవసరం అన్నారు.0--5 ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి.తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు తావు ఇవ్వకుండా సమీప పోలియో కేంద్రానికి తమ చిన్నారులను తీసుకువెళ్లి పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగ స్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అని,ప్రతి చిన్నారి ఆరోగ్యమే మన అందరి బాధ్యతను అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎర్ర సుశీల లక్ష్మయ్య,వార్డు నెంబర్లు రవి తేజ,రాజు,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు,చిన్నారుల తల్లిదండ్రులు,తదితరులు, పాల్గొన్నారు.

# 30న రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్

**సీ కే న్యూస్ :ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జూన్ 28 2026:** మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం ఏన్కూరు మండల కేంద్రంలోని కమ్మవారి కళ్యాణ మండపంలో నిర్వహించిన మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో రైతు ఆశీర్వాద సభ పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, జూన్ 30న జరిగే రైతు ఆశీర్వాద సభకు వైరా నియోజకవర్గం నలుమూలల నుంచి రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి రైతులను చైతన్యపరిచి సభకు తరలించే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, రైతుల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా ప్రచారం నిర్వహించాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.
ప్రచార పోస్టర్లలో పేర్కొన్నట్లుగా రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేయండి", "లక్షలాదిగా తరలిరండి... ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి" అనే సందేశాలను ప్రతి గ్రామానికి చేరవేయాలని సూచించారు. రైతు ఆశీర్వాద సభను చారిత్రాత్మక విజయవంతం చేయడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు స్వర్ణ నరేందర్, సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూగుల్ లచ్చిరామ్ నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ మల్కం గంగయ్య, మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు, సమావేశ ఇంచార్జ్ రాంపూడి రోశయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ కొప్పుల ప్రభావతి రెడ్డి, జిల్లా సెక్రటరీ సామెల్, రైతు సమన్వయ కమిటీ సభ్యులు మేడ ధర్మారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య లాలు, ఉపసర్పంచ్ ఎస్కె గాలిబ్, మాజీ ఎంపీటీసీ సెబాస్టిన్, గ్రామ పంచాయతీ బీఎల్వోలు, కార్యదర్శులు, సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్నిప్రారంభించిన సర్పంచ్ కిలారు మనోహర్ బాబు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ప్రారంభించి, ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత. ఆరోగ్యవంతమైన, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలి"లిలి అని పిలుపునిచ్చారు.
మొదటి రోజు పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చింతకాని మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. మండలంలో మొత్తం 0--5 సంవత్సరాల వయస్సు గల పిల్లల లక్ష్యం 2,849 కాగా, మొదటి రోజే 2,763 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా 97 శాతం లక్ష్యాన్ని పూర్తి చేశారు. మిగిలిన రెండు రోజుల పాటు వైద్య సిబ్బంది ఇంటింటికీ (హౌస్ టు హౌస్) వెళ్లి పోలియో చుక్కలు వేయించుకోని మిగిలిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు వైద్య అధికారులు తెలిపారు.లి
ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్, సూపర్‌వైజర్లు లిఇస్మాయిల్, జ్యోతి లక్ష్మి, కనకతార, ఫార్మసిస్టులు లిసిరాజ్, శ్రీనివాస్‌లి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ..!

## ఖమ్మం జిల్లాలో నడిరోడ్డుపై రైతులకు సంకెళ్లు వేసి జైలుకు పంపించిన చరిత్ర బిఆర్ఎస్ ది



**సీకే న్యూస్ ప్రతినిధి :**ఖమ్మం జిల్లాలో నడిరోడ్డుపై రైతులకు సంకెళ్లు వేసి జైలుకు పంపించిన చరిత్ర బిఆర్ఎస్ ది అదే ఖమ్మంలో రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ రాష్ట్ర రైతాంగాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఘనత కాంగ్రెస్ ది ఈనెల 30వ తేదీన చింతకాని మండలం జగన్నాధ పురంలో 'రైతు ఆశీర్వాద సభ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతుభరోసా నిధుల విడుదల లక్షలాదిగా రైతులు తరలివచ్చి విజయవంతం చేద్దాం గత పదేళ్లు కేంద్ర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నవాళ్లు నేడు ప్రజాప్రభుత్వంపై అవాకులు, చవాకులు పేలుచుతున్నారు. ప్రజలు వారిని పట్టించుకోవడం లేదనే తీవ్ర ఫ్రస్ట్రేషన్‌లో అసత్యాలు మాట్లాడుతూ మభ్యపెట్టాలని చూస్తున్నారు. ఇదే ఖమ్మం పట్టణంలో నడి రోడ్డుపై అన్నదాతలకు సంకెళ్లు వేసి జైలుకు పంపించిన దుర్మార్గాన్ని ఈ జిల్లా ప్రజలు ఎన్నటికి మరవరు నాడు రైతులను విస్మరించి హింసించిన వాళ్లే నేడు మొసలి కన్నీరు కారుస్తూ కపటప్రేమ ఒలకబోస్తున్నారు. ఈ రాజకీయ డ్రామాలను రైతులందరూ గమనిస్తూనే ఉన్నారు.

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురంలో ఈనెల 30వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్న 'రైతు ఆశీర్వాద సభ' ఏర్పాట్లను ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ స్థలాలను పరిశీలించి, వాతావరణ మార్పులను తట్టుకునేలా జర్మన్ హ్యాంగర్లతో వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించడం జరిగింది .

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సాహసోపేత నిర్ణయాలతో అన్నదాతలకు కొండంత అండగా నిలుస్తోంది. గత రెండున్నరేళ్లుగా ఇచ్చిన ప్రతి మాటను అక్షరాలా నిలబెట్టుకుంటూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోంది. అంతే కాదు వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి వారం రోజుల్లోనే రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేసిన రైతన్నల ప్రభుత్వం ఇది.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యేలందరినీ కలుపుకుని ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులందరం ప్రతిపక్షాలకు కనువిప్పు కలిగేలా కనీవినీ రీతిలో రైతు ఆశీర్వాద సభ నిర్వహించబోతున్నాం.ఇంతటి చారిత్రాత్మక సభకు లక్షలాది మంది రైతులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతున్నాను. రాష్ట్ర ప్రగతి ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచి ఖమ్మం అంటేనే కాంగ్రెస్ కంచుకోట అని మళ్ళీ నిరూపించాలి.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోరం కనకయ్య , పాయం వెంకటేశ్వర్లు , తెల్లం వెంకట్రావు ,జారే ఆదినారాయణ , మట్టా రాగమయి దయానంద్ , రాందాస్ నాయక్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , తోట దేవీ ప్రసన్న , జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ వివిధ శాఖల ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారుద

## చిన్నారుల ఆరోగ్యం కోసం, రెండు చుక్కలు పల్స్ పోలియో,

- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన,
- సర్పంచ్ స్రవంతి సతీష్,



**జూన్ 28 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట పట్టణ కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకుని సర్పంచ్ స్రవంతి సతీష్, వారు మాట్లాడుతూ ప్రతి ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల వేయించాలి అని అన్నారు, చిన్నారులకు తమ చేతుల మీదుగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా తమ ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. "ప్రతిసారి రెండు చుక్కలు – పోలియోపై నిరంతరంగా విజయం" అనే నినాదంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబంది, తల్లులు తమ పిల్లలతో కలిసి విజయవంతం చేశారు,

# అంబరానంటిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి జన్మదిన వేడుకలు



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా**

వనపర్తి నియోజకవర్గ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఆయన నివాసంలో అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల నుంచి ఉన్నత విద్య వరకు చదివి, వ్యవసాయ శాస్త్రంలో ఎంఎస్సీ, మలేషియాలో పీహెచ్‌డీ, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ పూర్తి చేసిన చిన్నారెడ్డి ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్న నాయకుడని కొనియాడారు.

వనపర్తి నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా సేవలందించి నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ కీలక పాత్ర పోషించారని, ప్రస్తుతం ఏఐసీసీ కార్యదర్శిగా, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల ఇన్‌చార్జిగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్నారని తెలిపారు. అలాగే ప్రజాభవన్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు.

చిన్నారెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, ఆయురారోగ్యాలతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, సింగిల్ విండో అధ్యక్షుడు సహదేవుడు, గోపాల్‌పేట మండల అధ్యక్షుడు నరహరి, పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు ఎత్తం చరణ్‌రాజ్, మన్యం యాదవ్, విజయబాబు, సిరివాటి సురేష్, నందిమల్ల రామ్, యుగంధర్ రెడ్డి, రామ్‌జీ నాయక్, సత్యం, కర్ణాకర్ రెడ్డి, బాల్‌రాజు, శ్రీను, గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభ వేదిక వద్దకు చేరుకోవాల్సిన మార్గాలు: వైరా ఏసీపీ



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**ఈనెల 30న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించిన మార్గాలలో ప్రయాణించే చింతకాని మండలం, జగన్నాథపురం గ్రామంలో జరిగే రైతు ఆశీర్వాద సభ వేదిక వద్దకు సురక్షితంగా చేరుకోవాల్సిందిగా వైరా ఏసీపీ సారంగపాణి విజ్ఞప్తి చేశారు.

రైతు ఆశీర్వాద సభకు విచ్చేయు ప్రజలందరూ ట్రాఫిక్ పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించి, తమకు కేటాయించిన పార్కింగ్ స్థలాలలోనే వాహనాలను నిలిపి సభా ప్రాంగణానికి చేరుకోవాలని సూచించారు.

మార్గాలు రైతు ఆశీర్వాద సభకు విచ్చేయు ప్రజలకు ట్రాఫిక్ మరియు పార్కింగ్ సూచనలు..

1. పాలేరు నియోజకవర్గం కు చెందిన 4 మండలాలు, ముదిగొండ మండలం నుండి రైతు ఆశీర్వాద సభకు విచ్చేయు బస్సులు,ప్రజలు వెంకటగిరి ఎక్స్ రోడ్ వద్ద హైవే ఎక్కి, ధంసలాపురం వద్ద దిగి, పందిళ్లపల్లి మీదుగా వచ్చి వారికి కేటాయించిన పార్కింగ్ స్థలాలు 1 నుండి 5 వరకు వినియోగించుకోవలెను.
2. కారేపల్లి, కామేపల్లి మండలాల నుండి వచ్చే బస్సులు, ప్రజలు ఖమ్మం టౌన్ -- ముస్తఫా నగర్ మీదుగా పందిళ్లపల్లి చేరుకొని వారికి కేటాయించిన పార్కింగ్ స్థలాలు 1 నుండి 5 వరకు వినియోగించుకోవలెను.
3. సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూర్, కల్లూరు మండలాల నుండి వచ్చే బస్సులు, ప్రజలు కల్లూరు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కి, చింతకాని మండలం కోదుమూరు వద్ద దిగి, చింతకాని మీదుగా వచ్చి వారికి కేటాయించిన పార్కింగ్ స్థలాలు 7, 8 మరియు 15 వినియోగించుకోవలెను.
4. వైరా, కొనిజర్ల మండలాల నుండి వచ్చే ప్రజలు కొనిజర్ల మండలం బస్వాపురం, పెద్ద గోపతి, నేరేడ మీదుగా, చింతకాని ద్వారా వచ్చి వారికి కేటాయించిన పార్కింగ్ స్థలాలు 7, 8 మరియు 15 వినియోగించుకోవలెను.
5. ఏన్కూరు, తల్లాడ మండలాల నుండి వచ్చే బస్సులు, ప్రజలు వి. వెంకటాయపాలెం -- వందనం -- చింతకాని మార్గం ద్వారా వచ్చి వారికి కేటాయించిన పార్కింగ్ స్థలాలు 7, 8 మరియు 15 వినియోగించుకోవలెను.
6. ఎర్రుపాలెం, మధిర, బోనకల్లు, చింతకాని మండలాల నుండి వచ్చే ప్రజలు బోనకల్లు -- నాగలంచ మార్గం ద్వారా వచ్చి వారికి కేటాయించిన పార్కింగ్ స్థలాలు 10, 11, 12, 13 మరియు 14 వినియోగించుకోవలెను.
7. చింతకాని మండలం మత్కేపల్లి నామవరం వైపు ఉన్న ముదిగొండ మండలానికి సంబంధించిన గ్రామాలకు చెందిన బస్సులు, ప్రజలు మత్కేపల్లి క్రాస్ రోడ్డు నుంచి పందిల్లపల్లి ద్వారా వారికి కేటాయించినా పార్కింగ్ స్థానాలు 1 నుంచి 5 వరకు చేరుకోగలరు.

## రైతు ఆశీర్వాద సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**జిల్లావ్యాప్తంగా భారీగా తరలివచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్డు లో ఈ నెల 30న నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా రైతులు భారీ సంఖ్యలో ఈ సభకు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం, ప్రధాన వేదిక, రైతుల కూర్చునే ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు.రానున్న రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో సభకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. వర్షం వచ్చినా కార్యక్రమానికి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, నీరు నిల్వ కాకుండా



అవసరమైన చర్యలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ సదుపాయాలు, వాహనాల రాకపోకల నిర్వహణ, రైతుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ఇతర మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకుని, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. లిఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యుడు రాందాసు నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కామినేని సహకారంతో ఉచిత వైద్య శిబిరం



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 28: సికె న్యూస్ :** సంస్థాన్ నారాయణపురం. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కోతులాపురం గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో కామినేని వారి సౌజన్యంతో గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కురిమిద్ద వినోద శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కురుమిద్ద వినోద శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో అవసరం అని అన్నారు. కామినేని ఆసుపత్రి యజమాన్యం సామాజిక బాధ్యతగా ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలు చిన్న చిన్న అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ ఆరోగ్య శిబిరంలో వైద్యులు రోగులను పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. రక్తపోటు, మధుమేహం, తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహ, వార్డు సభ్యులు, కామినేని ప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పందిళ్ళపల్లిలో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం -



**సీకే న్యూస్ ప్రతినిధి :** ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్లపల్లి గ్రామంలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం చురుకుగా కొనసాగింది.?ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ వత్సవాయి పద్మ, మరియు ఉప సర్పంచ్ మేకల కల్పన పాల్గొని చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు స్వీకరించి ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు.?ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం (గూచీవీ) లు, ఆశా కార్యకర్తలు, పిల్లతల్లులు చిన్నారులు పాల్గొన్నారు. లిఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయిద్దాం.. పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం!

## పల్స్ పోలియో ప్రతి బిడ్డకు రక్షణ కవచం

**చైర్పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్**



**చౌటుప్పల్ జూన్ 28: సికె న్యూస్ :**చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకి పోలియో చుక్కలు వేసి కార్యక్రమం ప్రారంభించనున్నారు, అనంతరం చైర్పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, తల్లిదండ్రులు తమ ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, పాక చిరంజీవి, చింతల ఉమామహేశ్వరి సాయిలు, ఎండి హను బాయ్, బత్తుల జయమ్మ దాస్,వైద్యాధికారులు సుమన్ కళ్యాణ్, కాటమరాజు పాండురంగారావు, వైద్య సిబ్బంది,ఆశ వర్కర్లు, చిన్నారులతల్లిదండ్రు, తదితరులు పాల్గొన్నారు,

## అల్లందేవిచెరువు గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 28 (సికె న్యూస్):**-యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండలం, అల్లందేవిచెరువు గ్రామంలో ఈరోజు నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి సుర్వి సౌజన్య రాజు గౌడ్ ప్రారంభించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో నిరోధక చుక్కలను వేయించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ ప్రతి కుటుంబ బాధ్యత అని పేర్కొన్నారు.పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీమతి కవిత స్వామి యాదవ్, డాక్టర్ శారద , ఏఎన్ఎం సిబ్బంది, ఆశా వర్కర్ లావణ్య , గుత్త రాణమ్మ ,గ్రామ ప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని సన్మానించిన కాంగ్రెస్ నేతలు...



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలంలోని మత్కేపల్లి క్రాస్‌రోడ్ వద్ద నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు.

ఈ సందర్భంగా నాయకులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సీఎం సభ విజయవంతం కావడానికి చేపట్టిన ఏర్పాట్లపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సభకు ఇంటింటి ప్రచారానికి శ్రీకారం

- రాయమాదారం గ్రామస్తుల ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించిన వైరా ఎమ్మెల్యే రాందాస్



**సి కే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జూన్ 28 2026:** చింతకాని మండలం జగన్నాథపురంలో ఈ నెల 30న నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలనే లక్ష్యంతో రాయమాదారం గ్రామస్తులు వినూత్నంగా రూపొందించిన ప్రచార పోస్టర్‌ను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదివారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు ఆశీర్వాద సభకు ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభకు ప్రజలను ఆహ్వానించేందుకు గ్రామస్తులు ప్రత్యేక పోస్టర్ రూపొందించి ఇంటింటికీ తిరిగి ప్రచారం చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు.

గ్రామ నాయకులు మాట్లాడుతూ రైతు ఆశీర్వాద సభకు ప్రతి ఇంటికి వెళ్లి రైతులు, ప్రజలను వ్యక్తిగతంగా ఆహ్వానించి భారీగా తరలివచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాయమాదారం సర్పంచ్ ధారావత్ సోని, ఉపసర్పంచ్ ఇమ్మడి భద్రం, గ్రామ నాయకులు భూపతినాని, ఎస్‌కే నన్నే ఖాన్, ధారావత్ బాలాజీ, మాచినేని నరసింహారావు, మూలగల్ల కృష్ణారావు, వినోద్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి -రెండు చుక్కలు



**సి కే న్యూస్ చింతకాని.**సీతంపేట గ్రామంలో పల్స్- పోలియో కార్యక్రమంను ప్రారంభించిన సీతంపేట గ్రామ సర్పంచ్ ఆళ్ల మణి

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాల రమేష్ మరియు ఆశా, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నమండవ లో నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం.. ముఖ్య అతిథిగా పాల్గొన్న జోనల్ ఇన్‌చార్జి కూరపాటి కిషోర్.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రజా పాలనపేద కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఇందిరమ్మ ఇల్లు ద్వారా సొంతింటి కల సాకారమవుతోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్నమండవ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు మొగలి రాధ నూతన గృహంలో నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమానికి జోనల్ ఇన్‌చార్జి కూరపాటి కిషోర్ ముఖ్య అతిథిగా హాజరై ఇంటిని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కూరపాటి కిషోర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. సొంతింటి కలను నిజం చేస్తున్న ఈ పథకం పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నూతన గృహంలో అడుగుపెట్టిన మొగలి రాధ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, ఆ ఇంటిలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నెలకొనాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరీదు రామకృష్ణ, ఉపసర్పంచ్ తంగిరాల మాధవి--నర్సింహారావు, మండల సేవాదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్, వార్డు సభ్యులు



కాశీమాల కిరణ్ కుమార్, గుండ్ల అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, మోచర్ల చంద్రశేఖర్, అరికోట్ల ఏషోబ్, పర్చగాని వెంకటేశ్వర్లు, పర్చగాని సీతయ్య, మండే శ్రీను, మోర్ల గోవింద్, కొండమిది నాగరాజు, అన్నేపోగు సీతరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూరులో విజయవంతంగా పల్స్ పోలియో



**96% చిన్నారులకు పోలియో చుక్కలు**

**పోలియో రహిత లక్ష్యానికి మరో అడుగు**

**(సికె న్యూస్)ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జూన్ 28 2026:** పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఏన్కూరు మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో బూత్‌లతో పాటు మొబైల్ వైద్య బృందాలు గ్రామాలు, తండాలను సందర్శించి అర్హులైన పిల్లలకు పోలియో చుక్కలు అందించాయి.

ఏన్కూరు ప్రధాన కూడలి నందు ఏర్పాటు చేసిన పోలియో బూత్‌ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ నాగమణి ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. డాక్టర్ నాగమణి మాట్లాడుతూ, "నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు", "పోలియో రహిత సమాజమే మన దేశ లక్ష్యం, మనందరి బాధ్యత" అని తెలిపారు.

కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బాలకృష్ణ మొబైల్ వైద్య బృందంతో కలిసి కొత్త మేడేపల్లి గ్రామాన్ని సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండలవ్యాప్తంగా మొత్తం 96 శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. మిగిలిన అర్హులైన పిల్లలకు ప్రత్యేక బృందాల ద్వారా చుక్కలు వేయనున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బంగపాటుకు లోనైనా నాగులవంచ గ్రామ బీసీ మహిళ సర్పంచ్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనవలసిన ప్రథమ పౌరురాలు నాగులంచ గ్రామ సర్పంచి నారాగాని రాంబాయి గారిని సిపిఎం ఆఫీస్ ప్రక్కన అంగన్వాడి కేంద్రనికి రమ్మని పిలిచి ఆమె అక్కడ ఎదురు చూస్తుండగా ప్రోగ్రామ్ ను నాగులవంచ స్థానిక హాస్పటల్ నందు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కనీసం అక్కడ ఎదురు చూస్తున్న మహిళా సర్పంచ్ ని పిలవకుండా గ్రామంలో కొద్దిమంది పెద్దలు వార్డు మెంబర్ల చేత ఎన్నిక చేయబడిన ఉపసర్పంచ్ మరియు గ్రామానికి చెందిన వారూ చేతులు మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు కనీసం కృతజ్ఞత లేకుండా అక్కడే ఎదురు చూస్తున్న బీసీ బిడ్డ ఒక మహిళ సర్పంచ్ అత్యధిక మెజార్టీతో గెలిచిన ప్రథమ పౌరాలైన నారగాని రాంబాబుకి అవమానం జరిగే విధంగా తనను పిలవకుండా అక్కడే ఉంచినందుకు నాగులవంచ గ్రామంలో ఉన్న పార్టీలకు రాజకీయాలకు అతీతంగా బీసీ లందరూ చాలా తీవ్రంగా ఖండిస్తున్నారు పైగా పల్స్ పోలియో కార్యక్రమం చేసిన డాక్టర్ పై చర్య తీసుకోవాలని ఎవరైనా నిబంధన ప్రకారం ఫోటో కాల్ ప్రకారం ప్రథమ పౌరురాలు లేకుండా గ్రామస్థాయి ఈ కార్యక్రమం చేయటం అత్యంత బాధాకరమని చాలా మంది బాధపడుతున్నారు.

ఇంకొకసారి ఇలాం

## మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన సిరిచల్మ ఉపసర్పంచ్ అరెస్ట్

- వాట్సాప్ స్టేటస్‌లో రెచ్చగొట్టే వీడియో పోస్టు చేసిన నిందితుడు
- ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అరెస్ట్
- మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, వీడియోలను వెంటనే తొలగించాలి
- ఇచ్చోడా ఎస్ హెచ్ ఓ కె నరేష్ కుమార్

**సి కే న్యూస్:**ఇచ్చోడ మండలంలోని సిరిచల్మ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ అబ్దుల్ అజీమ్ మత విద్వేషాలు రెచ్చగొట్టే ఉద్దేశ్యంతో ఒక వీడియోను రూపొందించి తన వాట్సాప్ స్టేటస్‌లో పోస్టు చేసిన ఘటనలో అతనిపై ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఇచ్చోడా ఎస్ హెచ్ ఓ కె నరేష్ కుమార్ తెలిపారు. తెలంగాణలోని ఒక జిల్లాలో జరిగిన సంఘటనను వక్రీకరించి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తూ ప్రజల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు, శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని, సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సమాచారం నిజమో కాదో నిర్ధారించుకోకుండా షేర్ చేయవద్దని సూచించారు. ముఖ్యంగా వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లు తమ గ్రూపుల్లో లేదా స్టేటస్‌లలో మత విద్వేషాలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వీడియోలు, పోస్టులు, సందేశాలు కనిపించిన వెంటనే వాటిని తొలగించడంతో పాటు సంబంధిత వ్యక్తులను హెచ్చరించాలని తెలిపారు. అలాంటి పోస్టులను ఉద్దేశపూర్వకంగా కొనసాగించినా, నిర్లక్ష్యం చేసినా అవసరమైతే వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లపై కూడా




చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాజంలో శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. అనుమానాస్పద పోస్టులు, విద్వేషపూరిత సందేశాలు, రెచ్చగొట్టే వీడియోలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా పనిచేస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు.

## చిరుత కలకలం.. కొత్తగూడలో భయం!

- ప్రజలనుఅప్రమత్తం చేసిన అధికారులు
- కొత్తగూడ అటవీ శాఖ అధికారి వంశీకృష్ణ

**సీకే న్యూస్ కొత్తగూడ ప్రతినిధి**




చిరుతపులి సంచారం స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది. నర్సంపేట, మహబూబాబాద్ జిల్లా లో గూడూరు, కొత్తగూడ ఫారెస్ట్ బీట్లు ఒకదానికొకటి కలిసి ఉండటంతో, చిరుత ఏ క్షణాన ఎటు నుంచి దాడి చేస్తుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

తాజాగా ఆదివారం ఉదయం నర్సంపేట డివిజన్, ఖానాపురం మండలంలోని కొత్తూరు ప్రాంతంలో చిరుత సంచరించినట్లు స్థానికులు గుర్తించారు. ఈ పరిణామంతో అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించారు. కొత్తగూడ అటవీ శాఖ అధికారి వంశీకృష్ణ ప్రజలను అప్రమత్తం చేస్తూ కీలక సూచనలు జారీ చేశారు.

గుంజేడు ముసలమ్మ తల్లిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు అడవి లో కుటుంబ సభ్యులతో కలిసి వంటలు చేసుకుంటారని అత్యంత జాగ్రత్తగా ఉండాలి. పశువులను మేత కోసం అడవిలోకి పంపవద్దని స్పష్టం చేశారు. రాత్రి వేళల్లో బైక్‌లపై అడవి మార్గాల్లో ప్రయాణించవద్దని హెచ్చరించారు.

చిరుతపులి కదలికలు కనిపిస్తే వెంటనే స్థానిక అటవీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

చిరుతపులి ఎటువైపు నుంచి దాడి చేస్తుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## చిన్న మండవ గ్రామంలో పల్లె దావఖాన్ లో పల్స్ పోలియో కార్యక్రమాన్నిప్రారంభించిన సర్పంచ్ పర్సరామచంద్ర రావు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చిన్న మండవ గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రామచంద్ర రావు ప్రారంభించి, ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత. ఆరోగ్యవంతమైన, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలి"అని పిలుపునిచ్చారు.

మొదటి రోజు పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది.

చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా 97 శాతం లక్ష్యాన్ని పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తంగిరాల మాధవి ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ..!

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం -- రైతు హామీల అమలులో పూర్తిగా విఫలమైంది



**మాజీ ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
మధిర నియోజకవర్గం, చింతకాని మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాజీ ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లింగాల కమల్‌రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో రైతులకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. రైతులకు ప్రకటించిన రుణమాఫీ ఇప్పటికీ పూర్తి స్థాయిలో అమలు కాలేదని, అనేక మంది అర్హ రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ, వడ్డీ భారం మోయలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.
అలాగే, రైతు భరోసా పథకాన్ని కూడా రైతులందరికీ సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. వరి, మొక్కజొన్నతో పాటు ఇతర పంటలను విక్రయించిన రైతులకు రావాల్సిన బకాయిలు, టోకెన్ స్లిప్‌లకు సంబంధించిన చెల్లింపులు, బోనస్ సకాలంలో అందక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆరోపించారు.
వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు విపరీతంగా పెరిగినా, రైతులకు తగిన గిట్టుబాటు ధర, సకాలంలో ప్రభుత్వ సహాయం అందడం లేదని అన్నారు. పంటలు పండించిన రైతు చివరకు తన కష్టానికి తగిన ప్రతిఫలం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శించారు.
గత బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్) ప్రభుత్వ హయాంలో రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులు, పలు దఫాల రుణమాఫీ వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు అండగా నిలిచామని, రైతు సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. రైతు ఆత్మవిశ్వాసాన్ని పెంచే విధంగా పథకాలు అమలు చేశామని అన్నారు.
ప్రస్తుతం రైతులు పంట పండించినా గిట్టుబాటు ధర లేక, బకాయి చెల్లింపులు ఆలస్యం కావడం, పెట్టుబడి కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ప్రజలను ఆకర్షించడానికే తప్ప, వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలో కనిపించడం లేదని విమర్శించారు.
ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల ఆవేదనను అర్థం చేసుకొని, రుణమాఫీ, రైతు భరోసా, వరి, మొక్కజొన్న బకాయిలు, టోకెన్ స్లిప్ చెల్లింపులు, ధాన్య బోనస్ వంటి పెండింగ్ అంశాలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమాన్ని రాజకీయాలకు అతీతంగా చూడాలని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.
ఈ ప్రెస్‌మీట్‌లో తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, చింతకాని మండల బీఆర్ఎస్ నాయకులు, మండల పరిధిలోని 26 గ్రామాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దిశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.







**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం పరిధిలో తిరుమలాపురం గ్రామానికి చెందిన అంకెర్ల మోహన్ రావు మౌనిక తల్లి ఖమ్మం రూరల్ మండల పరిధిలోని కామంచికల్ సమీపంలోని ముత్యాలగూడెం గ్రామానికి చెందిన తాళ్ళ పద్మ గారు కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, వారి జ్ఞాపకార్థం నిర్వహించిన దిశ దినకర్మ (పెద్దకర్మ) కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా తాళ్ళ పద్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, పరమాత్మ తాళ్ళ పద్మ గారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు నాయుడు శ్రీనివాసరావు, దారేల్లి సురేష్, కొమ్ము శీను, బల్లి రామకృష్ణ, చాపల మడుగు వెంకటేశ్వర్లు, ఐతం తిరపయ్య, తుడుం వెంకటేశ్వర్లు, గోగుల రాము మరీదు రాము,తదితరులు పాల్గొన్నారు.

# నేరడ గ్రామంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం పరిధిలోని నేరడ గ్రామ హెల్త్ సెంటర్ కేంద్రంలో జూన్ 28న ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ ప్రారంభించి ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా ఆరోగ్య శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.
అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, గ్రామ ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయాలని ఆయన సూచించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ పటాన్ సిస్టర్ లక్ష్మీ ,ఆశా వర్కర్లు ఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, గ్రామపంచాయతీ సిబ్బంది,పాల్గొన్నారు.

# నాగులవంచలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ నారగాని రాంబాయి.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా నాగులవంచ గ్రామంలోని అంగన్‌వాడీ (గడి) కేంద్రంలో గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నారగాని రాంబాయి మాట్లాడుతూ, పోలియో రహిత భారతదేశం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకోవాలని కోరారు. గ్రామంలోని ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. పిల్లల్లో పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఇంటి సహకారం ఎంతో అవసరమని, ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా చూసే బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఆమె తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇటువంటి ప్రజారోగ్య కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గ్రామ ప్రజలకు పోలియో చుక్కల ప్రాముఖ్యతను వివరించి, ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోకుండా అంగన్‌వాడీ కేంద్రాలు, బూత్‌ల వద్దకు వచ్చి పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలోని ప్రతి చిన్నారి ఆరోగ్యమే లక్ష్యంగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# రాఘవపురంలో పోలియో చుక్కలు కార్యక్రమం.....



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం రాఘవాపురం పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో పోలియో చుక్కలు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, ఉప సర్పంచ్ అబ్బూరి మహేష్, అంగన్వాడీ కార్యకర్త సిహెచ్ కనకమ్మ, ఆశ పుట్ట బంతి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథపురం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ తాళ్లూరి స్వప్న ఉప సర్పంచ్ అలవాల శ్రీదేవి




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** జగన్నాథపురం గ్రామంలో సర్పంచ్ తాళ్లూరి, స్వప్న ఉపసర్పంచ్ శ్రీదేవి పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.
కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చర్యలు చేపట్టారు.
ఈ సందర్భంగా సర్పంచ్ తాళ్లూరిస్వప్న మాట్లాడుతూ, 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.

# 23 గ్రామాలకు మహిళా సమాఖ్య భవనాలు మంజూరు,

- **ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి కి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి, ధన్యవాదాలు,**
- **తెలియజేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి**



**సి కే న్యూస్ ప్రతినిధి.** దౌల్తబాద్ రాయపోల్ (ఉమ్మడి) మండలంలోని 23 గ్రామాలకు రూ.2.30 కోట్ల వ్యయంతో మహిళా సమాఖ్య భవనాలు మంజూరు కావడం ఎంతో సంతోషకరమైన విషయమని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ మద్దెల స్వామి అన్నారు.
మహిళా సమాఖ్య భవనాల మంజూరుకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి , దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేసిన ప్రత్యేక కృషి, నిరంతర చొరవ ఫలితంగానే ఈ నిధులు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు.
మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు అందుబాటులోకి రావడం ద్వారా సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ మహిళల సాధికారత, స్వయం సహాయక సంఘాల బలోపేతం, గ్రామీణాభివృద్ధికి ఈ భవనాలు ఎంతో దోహదపడతాయని అన్నారు.
ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్‌లు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి, మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణను త్వరితగతిన పూర్తి చేసి, నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి సకాలంలో పూర్తి చేసేలా సహకరించాలని కోరారు.
ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామికి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి, దౌల్తబాద్(ఉమ్మడి) మండల ప్రజల తరఫున, మహిళా సంఘాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఇదే విధంగా కొనసాగాలని, దౌల్తబాద్(ఉమ్మడి) మండల అభివృద్ధికి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి సహకారంతో ఎల్లప్పుడూ కృషి చేస్తానని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి తెలిపారు.

# సీఎం రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లు వేగవంతం చెయ్యాలి.





**రైతులకు చెల్లించాల్సిన మొక్కజొన్న ల డబ్బులు అకౌంట్ లో జమ అయితున్నాయి.**
**రైతు శ్రేయస్సు కొరకే కాంగ్రెస్ యోచన.**
**మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటికి, తుమ్మల సూచన.**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
సీఎం రైతు ఆశీర్వాద సభ ఏర్పాటు త్వరితంగా ఏకవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు తెలిపారు. ఈనెల 30వ తారీకు మత్కేపల్లి క్రాస్ రోడ్ వద్ద జరగబోయే రైతు ఆశీర్వాద బహిరంగ సభకు ముమ్మరంగా కొనసాగుతున్న పనులను ఆదివారం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు రైతుల పండించిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేసిన మొక్కజొన్నల డబ్బులను రైతులు కు త్వరగా చెల్లించాలని అడగగా మంత్రి తుమ్మల రైతు శ్రేయస్ కొరకే కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన మొక్కజొన్నలు డబ్బులు ఈ వెంటనే వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని, సూచన చేశారు మండలంలో రైతాంగం పట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావుకు ఉన్న మక్కువ తో రైతుల కొరకు అడిగిన ప్రశ్నకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నవ్వుతూ సమాధానం ఇచ్చారు. ఈ రైతు ఆశీర్వాద సభకు చింతకాని మండలం నుంచి సుమారు లక్ష మంది తో జన సమీకరణ చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ సహకార కార్యదర్శి కె.నరేంద్ర మోహన్ ఐఏఎస్, కమిషనర్ గోపి, జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గెడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, సుడా చైర్మన్స్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద, నాయకులు సాదు రమేష్ రెడ్డి, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపి మండల నాయకులు బందెల నాగర్జున, ఖమ్మం పట్టణం వార్డుల కౌన్సిలర్లు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు వేసిన కౌన్సిలర్ గువ్వల గోపాల్

**సికే న్యూస్ ప్రతినిధి గద్వాల** ఈరోజు గద్వాల పట్టణ కేంద్రంలోని 24వ వార్డు బస్తీ దవాఖాన నందు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి 24వ వార్డు,కౌన్సిలర్ గువ్వల గోపాల్ మరియు 25 వార్డు కౌన్సిలర్ మోహన్ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో లాంటి ప్రమాదక వ్యాధుల నుంచి చిన్నారులు రక్షించేందుకు ఈ కార్యక్రమం చాలా కీలకమని, ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగ వేయించాలని వారి తల్లిదండ్రులకు సూచించారు. ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణానికి ఈ కార్యక్రమం ఎంతోగాను దోహదపడుతుందని తెలిపారు.



## ఇష్టను రాజ్యాంగ మట్టి దందా



**జూన్ 27 (సి కే న్యూస్) చేగుంట :**చేగుంట మండలం పెద్ద శివనూర్ గ్రామం లో మట్టి దందా మాఫియా రెచ్చిపోతునారు . ప్రభుత్వ ఆస్తులను, ప్రకృతి మూలాలను కొల్లగొడుతూ వేల రూపాయలు విలువైన సహజ సంపదను, అక్రమార్కులు స్వాహా చేస్తున్నారు. పెద్ద శివనూర్ గ్రామం లోని ఊర చెరువు నుండి గత కొన్ని రోజుల నుండి కొంతమంది స్వార్థపరులు, ప్రభుత్వ కాలువను వుడ్చివేసి,ప్రైవేట్ భూమి వరకు, భారీగా అక్రమ మట్టి తవ్వకాలు చేస్తూ, రవాణా సాగిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు ఉన్నాయనే అబద్ధపు ప్రచారంతో రోజుకు వందల ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తూ, లక్షల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఈ అక్రమ దందాపై స్థానిక శ్రేణులు తిరగబడటంతో మట్టి మాఫియా బాగోతం బట్టబయలైంది.

## నేడు (సోమవారం) న నిర్వహించనున్న మెగా రైతు మేళా రద్దు... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం మత్కెపల్లి క్రాస్ రోడ్, లో నేడు అనగా తేది: 29-6-2026 (సోమవారం) రోజున నిర్వహించనున్న రైతు మేళా కార్యక్రమం భారీ వర్షం కారణాన రద్దు చేయబడినదని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మంగళవారం (తేది: 30-6-2026) న నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ నిర్వహణ విషయమై సోమవారం ఉదయం క్షేత్ర సందర్శన చేసి, సాధ్యాసాధ్యాల మేరకు నిర్ణయం తీసుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జిల్లా పౌరసంబంధాల అధికారి, ఖమ్మం కార్యాలయంచే జారీచేయనైనది.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హత్యకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుంది



**సికె న్యూస్ ప్రతినిధి గద్వాల**

ప్రశ్నించే గొంతుకలను అణిచి వేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

దీ=గా సీనియర్ నాయకులు ధరూర్ మండలం జు॥ జడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇరుకున పెడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి =గా ప్రవీణ్ కుమార్

వీఆర్ఎస్ తీసుకున్న సీనియర్ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ప్రాణహాని పొంచి ఉందని ఇంటలిజెన్స్ వర్గాలు చెబుతున్న మాజీ ఐపీఎస్‌కు భద్రత తొలగించడం వెనకాల కుట్ర దాగి ఉందా..

దీ=గా పార్టీలో కీలకపాత్ర పోషిస్తూ కాంగ్రెస్ పార్టీ కామ్ చోర్ పనులను వైఫల్యాలను లోపాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసినందుకు గన్మెన్లను తొలగిస్తున్నారా..?

రేవంత్ రెడ్డి సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుంది

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బతికినంత కాలం సెక్యూరిటీ ఇవ్వాలని ఇంటిలిజెన్స్ నివేదిక ఇచ్చింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు విరుద్ధంగా ప్రవీణ్ కుమార్ గారి భద్రతా తొలగించారు.రాష్ట్రపతి అవార్డు సెక్యూరిటీ అవార్డు పొందిన ప్రవీణ్ కుమార్ గారి కే సెక్యూరిటీ తీసేస్తే ఎలా..? రేవంత్ రెడ్డి...సిర్పూర్ కాగజ్‌నగర్ మావోయిస్టు ప్రాబల్యం ఉన్నటువంటి నియోజకవర్గంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి భద్రత తీసేస్తే ఆయన్ని చంపడానికి ఏమైనా ప్రయత్నం చేస్తున్నారా..? అనే అనుమానం కలుగుతుంది.? ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి ఏం జరిగినా కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత అని పద్మా వెంకటేశ్వర రెడ్డి గారు అన్నారు ఈ కార్యక్రమంలో దీ=గా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సీఎం సహాయం నిధి ప్రజలకు గొప్ప వరం...

### పేదప్రజల సీఎం సహాయం నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే గారు

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** ఈరోజు గద్వాల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల టౌన్ వివిధ వార్డ్ సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయం నిధి ద్వారా మంజూరైన చెక్కులను లిఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.

మొత్తం 15 మంది లబ్ధిదారులు (3లక్షల 61 వేల 700 రూపాయలు)

బీ. శ్రీనివాసులు o/శీ బి. చిన్న లక్ష్మన్న కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.

గుగ్గిళ బాలు ఎ/శీ జీ. సాయి చరణ్ మాస్టర్ కు (చికిత్స) నిమిత్తం 42500 రూపాయల చెక్కును.

వి విజయలక్ష్మి ఎ/ వి చిన్న లక్ష్మన్న కు (చికిత్స) నిమిత్తం 41,000 రూపాయల చెక్కును.

ఏ అశోక్ o/శీ చంద్రన్న కు (చికిత్స) నిమిత్తం 31,500 రూపాయల చెక్కును.

మహేష్ యాదవ్ o/శీ జమ్మన్న కు (చికిత్స) నిమిత్తం 29,000 రూపాయల చెక్కును.

బీ. భాను బీ ఎ/శీ బి. ఆరీఫ్ కు (చికిత్స) నిమిత్తం 27,000 రూపాయల చెక్కును.

హసీనా ఎ/శీ మొహమ్మద్ ఉస్మాన్ కు (చికిత్స) నిమిత్తం 27,000 రూపాయల చెక్కును.



సత్యన్న జ/శీ కాలుకుంటాల రంగమ్మ కు (చికిత్స) నిమిత్తం 22,000 రూపాయల చెక్కును.

ఎండీ. బాబు పాషా

వా/శీ బాబు మియా కు (చికిత్స) నిమిత్తం 20,000 రూపాయల చెక్కును.

ఎం ఏ. సుధా ఎ/శీ ఎం. ఏ ఆంజనేయులు కు (చికిత్స) నిమిత్తం 19,000 రూపాయల చెక్కును.

కోళ్ల శృతి ఎ/శీ వెంకటేశ్వర్లు కు (చికిత్స) నిమిత్తం 17,000 రూపాయల చెక్కును.

షైక్ జహంగీర్ ఎ/శీ షైక్ మోయిన్ కు (చికిత్స) నిమిత్తం 16000 రూపాయల చెక్కును.

ఎం. అంజనమ్మ

జ/శీ బి. వీరేష్ కు (చికిత్స) నిమిత్తం 14500 రూపాయల చెక్కును.

రాణి ఔ/శీ చిన్న కురుమన్న కు (చికిత్స) నిమిత్తం 12000 రూపాయల చెక్కును.

బి. భాను బీ ఔ/శీ బీ. ఆరీఫ్ కు (చికిత్స) నిమిత్తం 7500 రూపాయల చెక్కును.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, మాజీ ఎంపీపీ విజయ్, కౌన్సిలర్ వెంకటమ్మ, నాయకులు కురుమన్న, వెంకటేష్, ధర్మనాయుడు, ఫయాజ్, రామచందర్, రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు... పోలియో రహిత భారత నిర్మాణానికి మనందరం సహకరిద్దాం."



### కుర్వపల్లి గ్రామంలో విజయవంతంగా పోలియో చుక్కల కార్యక్రమం

గద్వాల మండలంలోని కుర్వపల్లి గ్రామంలో ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి, పోలియో వ్యాధి నిర్మూలనపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అర్హులైన చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి, ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా చర్యలు చేపట్టారు.

పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వైద్య అధికారులు సూచించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్మిచేడు జములమ్మ ఆలయంలో తెలంగాణ సాదు పరిషత్ ఆధ్వర్యంలో మహాజన శక్తి కార్యక్రమం:--




**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని నడిగడ్డ ఇలవేల్పుగా ప్రసిద్ధి చెందిన జమ్మిచేడు జములమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో తెలంగాణ సాదు పరిషత్ ఆధ్వర్యంలో మహాజన శక్తి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సాధువులు, హిందూ సామాజిక వర్గాల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా తెలంగాణ సాదు పరిషత్ అధ్యక్షుడు శంకర్ స్వామీజీ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి మత స్వేచ్ఛను కల్పించిందని, హిందూ దేవాలయాలలో దర్శనం చేసుకునే హక్కు భక్తులందరికీ ఉందని పేర్కొన్నారు. ఇటీవల మల్దకల్ మండలంలోని మద్దెలబండ గ్రామంలో తనను పోలీసులు నిర్బంధించిన ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ, సంబంధిత అంశంపై అధికారులు చట్టబద్ధంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అలాగే జములమ్మ అమ్మవారిపై భక్తులకు ఉన్న విశ్వాసాలను గౌరవించాలని, ఆలయ సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షిస్తూ హిందూ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. హిందువులందరూ పరస్పర సహకారం, సామరస్యంతో సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వేదయోగి మహారాజ్, ఆత్మరామస్వామి, సి.వి.ఆర్. ప్రసాద్ జీ, డాక్టర్ పురుషోత్తం, కీర లింగేశ్వర స్వామి, ప్రియా చౌదరి తదితరులు పాల్గొన్నారు. విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు, స్థానిక హిందూ బంధువులు మరియు వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కార్యక్రమం మొత్తం ధార్మిక విలువలు, సామాజిక ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణ వంటి అంశాలపై చర్చలతో సాగింది.

## పొల్యూషన్ నుండి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడండి,



**అధికారులకు, పొలంపల్లి గ్రామ ప్రజల విన్నపం**

**జూన్ 28 (సీ కే న్యూస్) చేగుంట :** పొల్యూషన్ నుండి గ్రామని కాపాడాలి అధికారులకు, చేగుంట మండలం పొలంపల్లి గ్రామస్తులు అధికారులను కోరుకుంటున్నారు, గ్రామస్తుల వివరాల ప్రకారం గ్రామ శివారులో ఉన్న డెక్కన్ పేపర్ పరిశ్రమ నుండి విపరీతంగా రాత్రి సమయంలో పొగ వదలడంతో పోలంపల్లి గ్రామం మొత్తం బూడిదమయంగ మారిపోతుందన్నారు.పరిశ్రమ యాజమాన్యానికి గ్రామస్తులు సమస్య వివరించిన యాజమాన్యం పట్టించుకోకపోవడంతో గ్రామంలో ఉదయం లేచేసరికి బయట పెట్టిన వాహనాలు, ఆరుబయట ఆరవేసిన బట్టలు ఆ బట్టల పై, తెలుపు నలుపు బూడిద ఉంటుందన్నారు. గ్రామంలోకి ఇలా బూడిద వదలడం వలన ఆస్తమా రోగులకు గాలి పీల్చుకోవడం ఇబ్బందిగా మారి, తీవ్ర అనారోగ్యానికి గురవుతు ఆస్పత్రి పాలు అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశార, అధికారులు వెంటనే స్పందించి అట్టి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తప్ప భానుచందర్ కొండి మల్లేశం, వెన్నెలి సత్యం, చౌడం నర్సింలు,పి రాజు,కే యాదగిరి, యాట చంద్రం, దొడ్లే సురేష్,స్వామి,నరేష్, భాస్కర్, గణేష్, కే లక్ష్మణ్, కే రాజు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు,

## ప్రార్థివదేహాలకు నివాళులర్పించిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

**బాసు హనుమంతు నాయుడు గారు**



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం మన్నాపురం గ్రామంలో సంజీవయ్య తండ్రి శ్యాంసుందర్ రావు మరియు గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచేడు కౌన్సిలర్ చంటన్న సోదరి కొండమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.... విషయం తెలుసుకొని వారి స్వగృహాలకి వెళ్లి, ఇరువురి ప్రార్థివదేహాలకు పూలమాల వేసి, నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు....

వీరి వెంట,జి.రాఘవేంద్ర రెడ్డి,వెంకటేష్ నాయుడు,సోమశేఖర్ రెడ్డి,రాము,జాంపల్లి భరత్ సింహారెడ్డి,వినయ్,తిమ్మప్ప, హరి, రాముడు, లక్ష్మణ, మల్లికార్జున్, మహేందర్, నరేష్, వీరేష్,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

## కామ్రేడ్ అనగాని ఎల్లయ్య నాలుగో వర్ధంతి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి**

మండల పరిధిలో నాగలవంచ గ్రామంలో సిపిఎం పార్టీ నాయకుడు మాజీ సర్పంచ్ పేదల పాలిట పెన్నిధి మరపురాని మంచి మనిషి కామ్రేడ్ అనగాని ఎల్లయ్య

నాలుగో వర్ధంతి సభ బస్టాండ్ సెంటర్లో ఎల్లయ్య విగ్రహం వద్ద సిపిఎం పార్టీ కార్యకర్తలు అభిమానుల మధ్య రౌతు అప్పారావు అధ్యక్షతన ఘనంగా జరిగింది ఈ సభలో సిపిఎం పార్టీ డివిజన్ కమిటీ సభ్యుడు ఆలస్యం రవి, రైతు సంఘం మండల నాయకులు తోటకూరి వెంకట నరసయ్య, గ్రామ1వ శాఖ కార్యదర్శి కందరబోయిన కొండలరావు, రైల్వే కాలనీ ఉపసర్పంచ్ బండి నరేష్ సిపిఎం నాయకులు లేతాకుల గోపయ్య మొదలైన వారు పాల్గొని పూల మాలలు వేసి నివాళులు అర్పించారు,సభలో మాట్లాడిన వక్తలు అనగాని ఎల్లయ్య గారు గ్రామానికి పార్టీకి చేసినటువంటి సేవలను ఆయన వ్యక్తిత్వాన్ని కొనియాడారు అంతేకాకుండా సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు ఎర్రజెండా ముద్దుబిడ్డ పాతర్లపాడు అభివృద్ధి ప్రదాత కామ్రేడ్ సామినేని రామారావు హంతకులను ఇంకా పట్టుకోకపోవడాన్ని ప్రభుత్వ సమర్థతని తీవ్రంగా విమర్శించారు జూలై ఒకటో తారీకు పాతర్లపాడు లో జరిగే సామినేని రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో నాగులవంచ గ్రామం నుండి కదిరి రావాలని పిలుపునిచ్చారు.